విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల సోమవారం 16 సెప్టెంబర్ 2024 పేజీలు : 4 వెల : 2.00

హైడ్రా రాకతో కబ్జా నుంచి బయటపడ్డ ప్లాట్లు...

# హైడ్రాతోనే ఇది సాధ్యం




**మన వార్త** హైడ్రా రాకతో తమ ప్లాట్లు కబ్జా నుంచి బయటపడ్డాయని అమీన్?పూర్ పంచాయతీ పరిధిలోని పద్మావతినగర్? సిటిజన్స్? వెల్ఫేర్? అసోసియేషన్? తెలిపింది.ఆదివారం ప్రెస్?క్లబ్?లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్? అధ్యక్షుడు విజయ కుమార్?రెడ్డి మాట్లాడారు. 1986లో 24 ఎకరాల్లో పంచాయతీ అనుమతితో వేసిన 193,194,323,324 సర్వే నంబర్లలోని ప్లాట్లను తాము కొనుగోలు చేశామని తెలిపారు. దాని చుట్టుపక్కల ఏపీలోని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్? రెడ్డి, ఉమా మహేశ్వరమ్మ , సిస్టా రమేశ్?కూడా ప్లాట్లు కొనుగోలు చేసి తమకు దారి లేకుండా చుట్టూ గోడ కట్టారని వివరించారు. ఈ నెల 8వ తేదీన హైడ్రా అధికారులు వాళ్లు నిర్మించిన గోడలను తొలగించడంతో ప్లాట్లలోకి వెళ్లేందుకు తమకు అవకాశం ఏర్పడిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన హైడ్రాతోనే ఇది సాధ్యమైందన్నారు. రేవంత్?రెడ్డికి, హైడ్రా అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. తమ ప్లాట్లు గుర్తు పట్టలేని స్థితిలో ఉన్నాయని, వాటిని సర్వే చేసేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. గాయిత్రి, తనూజ, సయ్యద్? హఫీజ్, వారీశ్? తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫీ పిచ్చే ప్రాణాల పైకి తెచ్చింది



**మన వార్త** ఈ మధ్య కాలంలో యువతకు సెల్ఫీలు, రీల్స్ పిచ్చి ఎంత పట్టిందో అందరికి తెలిసిందే. తమకు ఎక్కువ లైక్స్ రావాలని.. ఎక్కువ వ్యూస్ రావాలని తమ ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా వింత వింత స్టాంట్స్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు.అయితే ఇప్పుడు అలాంటి ఓ సెల్ఫీ పిచ్చే ప్రాణాల పైకి తెచ్చింది. కాజీపేట కడిపికొండ రాంనగర్ సమీపంలోని రైల్వే ట్రాక్ పై ఆగివున్న గూడ్స్ రైలు మీద ఎక్కి సెల్ఫీలు దిగుతూ రీల్స్ చేస్తున్న క్రమంలో హై టెన్షన్ కరెంట్ వైర్స్ తగిలి పాస్టర్ రాజ్ కుమార్ అనే యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి.హై టెన్షన్ కరెంట్ వైర్స్ తాకడంతో 70% కాలిన గాయాలతో అతడిని 108 ద్వారా ఎంజీఎం కు తరలించారు. ప్రస్తుతం ఆ యువకుడికి వైద్యం అందిస్తున్నారు ఎంజీఎం వైద్యులు. అయితే ఎక్కువ శాతం చర్మ కాలిపోవడంతో ఆ యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది.

జగిత్యాల జిల్లాలో ఓ ప్రైవేట్ ట్రావెల్

# బస్సు బీభత్సం




**మన వార్త** జగిత్యాల జిల్లాలో ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సు బీభత్సం సృష్టించింది. జగిత్యాల రూరల్ మండలం పోలస చౌరస్తా దగ్గర రెండు టూ వీలర్స్ ను ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన బైండ్ల లచ్చన్న అనే వ్యక్తి మనువడు మల్లికార్జున్(10), మనవరాలు శ్రీనిధి (13) తో ధర్మపురి నుండి తిరుగి వస్తున్నారు. అల్లిపూర్ లో జరిగే వినాయక నిమజ్జన కార్యక్రమానికి లచ్చన్న మనువడు, మనుమరాలుని తీసుకెళుతున్నారు. టూ వీలర్ పై ప్రయాణిస్తున్న తాత భైండ్ల లచ్చన్న, మనుమరాలు శ్రీనిధి ఇద్దరు స్పాట్స్ లోనే మృతి చెందారు. మనుమడు మల్లికార్జున్ కు తీవ్ర గాయలు అయ్యాయి ఆస్పత్రికి తరలించారు.లచ్చన్న మనవడికి గాయాల పాలైయ్యాడు. బస్సు ఓ బైక్ ను తొక్కుకుంటూ వెళ్ళడంతో మృతదేహాలు నుజ్జు నుజ్జు అయ్యాయి. మరో బైక్ పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలు పాలయ్యారు.. వారిని జగిత్యాల జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రవేట్ బస్సు డ్రైవర్ పరార్ కావడంతో ప్రయాణికుల వద్ద వివరాలు సేకరిస్తున్నారు పోలీసులు. హైదరాబాదు లోని అంబర్ పేట్ వైశ్య సంఘానికి చెందిన 54 మంది ట్రావెలర్ బస్సులో వేములవాడకు వచ్చి కొండగట్టు దర్శనం చేసుకున్నారు. అనంతరం ధర్మపురి వెళ్తుండగా ఈ ఘనట జరిగింది. పోలీసులు యాక్సిడెం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కరీంనగర్ జిల్లాలో మరో వ్యాధి కలకలం...




**మన వార్త** కరీంనగర్ జిల్లాలో మరో వ్యాధి కలకలం రేపుతోంది. ఇప్పటికే మంకీపాక్స్ భయం కొనసాగుతుండగా.. ఇప్పుడు కొత్తగా ఓ చర్మ వ్యాధి భయపెడుతోంది.ప్రస్తుతం మంకీపాక్స్ అనే వైరస్ ప్రపంచవ్యాప్తంగా విజృంభిస్తోంది. దీని కారణంగా మరణాలు కూడా భారీగానే సంభవిస్తున్నాయి. దాంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ అన్ని దేశాలను అప్రమత్తం చేసింది. ఇటీవల ఇండియాలోనూ ఒక మంకీ పాక్స్ కేసు నమోదు కావడంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. అయితే ఇప్పుడు కరీంనగర్ జిల్లాలో ఓ కొత్త వ్యాధి ప్రజలను భయపెడుతోంది. ఈ వ్యాధి మొదట దురదతో మొదలై క్రమంగా గాయంగా మారుతున్నది. ఇప్పటికే అక్కడ వందల కేసులు నమోదయ్యాయి.ఈ సెల్యూలైటిస్ వ్యాధి సాధారణ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షనే. కానీ వ్యాధి తీవ్రతతో ప్రమాదకరంగా మారుతున్నది. ఈ చర్మ వ్యాధి ఎక్కువగా కాళ్లపై ప్రభావం చూపుతుంది. నిర్లక్ష్యం వహిస్తే శరీర భాగాలకు సోకే ప్రమాదం ఉంది. సెల్యూలైటిస్ వ్యాధి ఎక్కువగా వర్షాకాలంలో వస్తుంది. ఏటా పదుల సంఖ్యలో ఉండే ఈ వ్యాధి బాధితులు ఈసారి వందల్లో ఉన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

భక్త జనసంద్రంగా మారిన

# ఖైరతాబాద్...



**మన వార్త** ఖైరతాబాద్ భక్త జనసంద్రంగా మారింది. హైదరాబాద్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి మహాగణపతి దర్శనానికి భక్తులు భారీగా తరలిరావడంతో ఖైరతాబాద్ ప్రాంతం కిటకిటలాడుతోంది.గణేశ్ నిమజ్జన కార్యక్రమం ఉండటంతో ఇవాళ అర్ధరాత్రి వరకే దర్శనానికి అనుమతిస్తామని ఉత్సవ కమిటీ ప్రకటించింది. దీంతో భక్తుల రద్దీ మరింత పెరిగింది.ఐమ్యాక్స్ వైపు నుంచి జనం భారీగా తరలివస్తున్నారు. బారికేడ్లు తొలగించడంతో రద్దీని అదుపు చేయడం పోలీసులకు కష్టంగా మారింది. క్యూలైన్‌లో ఉన్న ఓ వృద్ధుడు ఊపిరాడక సొమ్మసిల్లి పడిపోయాడు. గణేశ్ విగ్రహం కూడలిలో కాలు కదపలేని పరిస్థితి నెలకొనడంతో మహిళలు, చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారు. మరో వైపు ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురుస్తోంది. వర్షంలో తడుస్తూనే భక్తులు గణపయ్యను దర్శించుకుంటున్నారు.

## ఆటో యూనియన్ రాష్ట్ర మహాసభ లు జయప్రదం చెయ్యండి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 15 (మన వార్తా ప్రతినిధి )**
తెలంగాణ రాష్ట్ర ఆటో , క్యాబ్ , వర్కర్స్ మహాసభ లు సెప్టెంబర్ 22-23 తేదీ లో కొత్తగూడెం లో జరుగుతున్నది అని ఈ మహాసభ లను ఆటో క్యాబ్ డ్రైవర్స్ అధిక సంఖ్య లో పాల్గొని జయప్రదం చెయ్యాలి అని ఆటో క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచెర్ల జమలయ్య విజ్ఞప్తి చేశారు . ఆదివారం కొత్తగూడెం ఏఐటీయూసీ కార్యాలయం లో మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ తో కలిసి జమలయ్య మాట్లాడుతూ ఆటో తెలంగాణ రాష్టం లో మోటార్ కార్మికుల పరిస్థితి దుర్భరంగా ఉన్నది అని అన్నారు ఉచిత బస్సు తో ఆటో డ్రైవర్స్ ఓనర్స్ పరిస్థితి పెనం మీద నుండి పోయి లో పడినట్లు ఉన్నది అని ఆవేదన వక్తం చేశారు. ఆటో డ్రైవర్ లు ఓనర్స్ కిస్తీలు కట్టలేక ఆత్మ హత్యలు చేసుకునే పరిస్థితి రాష్ట్రము లో నెల కొన్నది అని అన్నారు. ఈ రాష్ట్ర మహా సభలు లోఆటో కార్మికుల సమస్యలు పై చర్చ జరుగుతుంది అని అన్నారు ,ఈ మహాసభ లో ఆటో కార్మికులకు భద్రత - భరోసా కోసం ప్రభుత్వం కుటుంబానికి 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించాలి అని,పెన్షన్ 50 ఏళ్లకు ఇవ్వాలి అని , అన్ని రకాల టాక్స్ లు రద్దు చెయ్యాలి అని , హెల్త్ కార్డు లు ఇవ్వాలి , బీమా సౌకర్యం 10 లక్షలు ఇవ్వాలి అని ప్రభుత్వం పై ఏఐటీయూసీ పోరాటం చేస్తుంది అని తెల్పినారు.

## ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 15. (మన వార్త ప్రతినిధి ):**
భవిష్యత్తులో ఈ ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం మహబూబ్ నగర్ పట్టణంలోని సగర కాలనీలో సగర భవనంలో సగర సంఘం ఆధ్వర్యంలో సగర ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో పాల్గొని సగర విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టపడ్డ వారికి భవిష్యత్తు బంగారు మయమవుతుందని కాబట్టి చిన్నప్పటినుంచి క్రమశిక్షణతో కష్టపడి చదివితే మంచి జీవితం లభిస్తుందని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్, జిల్లా అధ్యక్షులు ప్రనీల్ చంద్, సగర సంఘం నాయకులు సత్యం పర్వతాలు నారాయణ గోపాల్ బీసీ సమాజ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ సాగర్ సవారి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ గవినోళ్ళ కృష్ణారెడ్డి కి నివాళులు అర్పించిన సియం



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 15. (మన వార్త ప్రతినిధి ):**
దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి తండ్రి స్వర్గీయ గవినోళ్ళ కృష్ణారెడ్డి దశదిన కర్మ కార్యక్రమం సందర్భంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా, చిన్న చింతకుంట మండలం, ధమగ్నాపూర్ గ్రామం చేరుకుని, స్వర్గీయ గవినోళ్ళ కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సియం గారితో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్వర్గీయ గవినోళ్ళ కృష్ణారెడ్డి కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, ఎంపి మల్లు రవి , ఉమ్మడి జిల్లాకు చెందిన శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సహృదయం చాటుకున్న గ్రామ సహాయక బృందం



**గండీడ్. సెప్టెంబర్ 15.( మన వార్త ప్రతినిధి ):**
గ్రామ సహాయక బృందం ఆధ్వర్యంలో భరోసాబి అంత్యక్రియల ఖర్చు నిమిత్తం చనిపోయిన వ్యక్తి కుటుంబానికి గ్రామ సహాయక బృందం తరపున ఆర్థిక సహాయం చేశారు అందులో భాగంగా...బిఆదివారం ఉదయం గుండె పోటుతో ఆకస్మిక మరణం చెందిన జంగళ్ళ గిర్ని భీమయ్య మరణించడం గ్రామానికి వారి కుటుంబ సభ్యులకు తీరని లోట మరణించిన వ్యక్తి కుటుంబానికి మా గ్రామ సహాయం బృందం తరపున ఆర్థిక సహాయం చేస్తే కొంతైనా మేలు చేసిన వారము అవుతామని కొంరెడ్డిపల్లి గ్రామ సహాయక బృందం ముందుకు వచ్చి వారి కుటుంబ సభ్యులకు లి4000/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు ఈ సహాయక బృందంలో మాల కాడి వెంకటయ్య ,నీరటి రవీందర్, కటిక వెంకటేష్ ,కుదుముల రాజు ,టైగర్ రవీందర్, కుంటపెంటయ్య ,రాపు ఆనంద్ ,రవి లోకేష్ ,ఎముక ఆంజనేయులు, మిల్లర్ నరసింహులు ,మోహన్, నల్ల కాడి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజస్థాన్ కు చెందిన సైబర్ నేరస్థుడు అరెస్టు



**హన్మకొండ సెప్టెంబర్ 15(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**దేశ వ్యాప్తంగా పెట్టుబడుల ముసుగుల్లో ప్రజలను నమ్మించి కోట్లల్లో సొమ్మును కాజేస్తున్న రాజస్థాన్ కు చెందిన సైబర్ నేరగాన్ని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వరంగల్ కమిషనరేట్ విభాగానికి చెందిన వరంగల్ సైబర్ క్రైమ్ పోలీసులు శనివారం రాత్రి అరెస్టు చేసారు. ఈ సైబర్ నేరస్తుడు ఇటీవల హనుమకొండ ప్రాంతానికి ఓ ప్రముఖ వైద్యుడుని నమ్మించి అతని ద్వారా ఆన్ లైన్ లో 21 లక్షల రూపాయలను పెట్టుబడి పెట్టించి మోసం చేశాడు. సైబర్ నేరగాడి చేతిలో మోసపోయినట్లుగా గుర్తించిన సదరు బాధితుడు సైబర్ పోలీసులను ఆశ్రయించగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారుల ఉత్తర్వుల మేరకు సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో పోలీసులకు అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకోని నిందితుడి అచూకీ కనుగోని ప్రత్యేక సైబర్ బృందం పోలీసులు నిన్నటి రోజున నిందితుడిని రాజస్థాన్ లో అరెస్టు చేసి వరంగల్ కమిషనరేట్‌కు తరలించారు. నిందితుడిని పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ ఏసిపి విజయ్‌కుమార్, ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్.ఐలు చరణ్, శివకుమార్, ఏ.ఏ.ఓ సల్మాన్ పాషా,, కానిస్టేబుళ్ళు కిషోర్ కుమార్, అంజనేయులు, రాజుతో పాటు ఇతర సైబర్ విభాగం సిబ్బందిని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

# 15 ఏళ్లు దాటిన బండ్లు ఇక తుక్కు కిందకే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 15( మనవార్త ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్రంలో వాహనాల పొగతో హైదరాబాద్, ఇతర సిటీల్లో కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరిన నేపథ్యంలో పొల్యూషన్ ను కంట్రోల్ చేయడంపై రవాణా శాఖ అధికారులు దృష్టి సారించారు. పదిహేనేండ్లు దాటిన టూ, త్రీ, ఫోర్ వీలర్లను ఇకపై రోడ్లపైకి అనుమతించరాదని, వాటిని తుక్కుగా మార్చాల్సిందేనని నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా త్వరలోనే ఆర్వీఎస్ఎఫ్(రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాప్ ఫెసిలిటీ) పేరుతో కొత్త పాలసీని అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఈ పాలసీని అమలు చేస్తున్న మహారాష్ట్ర, కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో మన రవాణా శాఖ అధికారులు పర్యటించి పూర్తి స్థాయిలో స్టడీ చేశారు. ఆ వాహనాల ఓనర్ల అడ్రస్ లకు వెళ్లి ఆరా తీస్తే.. తాము ఆ బండ్లను ఎప్పుడో అమ్మేశామని, ప్రస్తుతం ఎవరి వద్ద ఉందో కూడా తెలియదని చెప్తున్నారు. అయితే, ఆర్వీఎస్ఎఫ్ పాలసీ అమలులోకి వస్తే ఇకపై 15 ఏండ్లు దాటిన పాత వెహికల్స్ ను స్క్రాప్ కు వేయడం తప్ప అమ్మేందుకు అవకాశం ఉండదు. ఆ వెహికల్ తప్పనిసరిగా రవాణా శాఖ రికార్డుల్లో ఉంటుంది. దీనివల్ల ఇటు కాలుష్యం, అటు నేరాలు రెండూ తగ్గుతాయని అంటున్నారు. అన్నీ అనుకూలిస్తే ఈ ఏడాది చివరిలోపే ఈ పాలసీ అమలు కావచ్చని అధికారులు చెప్తున్నారు. సర్టిఫికెట్ ఆధారంగా 10% డిస్కౌంట్. పాత వెహికల్స్ ను స్క్రాప్ గా మార్చడం వల్ల ఆ వెహికల్స్ ఓనర్లకు కొంత మేలు జరిగేలా కూడా రవాణా శాఖ చర్యలు తీసుకుంటోంది. పాత వెహికల్స్ ను స్క్రాప్ గా మార్చినప్పుడు వచ్చే ఇనుప తుక్కుకు ఎన్ని కిలోలు అయితే అంత మొత్తానికి మార్కెట్ రేటు ప్రకారం ధరను చెల్లించనున్నారు. అలాగే వెహికల్ ఓనర్ కు ఒక సర్టిఫికెట్ కూడా అందజేస్తారు. అతడు కొత్త వెహికల్ ను కొనేటప్పుడు ఈ సర్టిఫికెట్ చూపిస్తే 10 శాతం డిస్కౌంట్ ఇచ్చేలా నిబంధనలు రూపొందిస్తున్నారు.

## వినాయక మండపాలను దర్శించుకున్న మన భారతీయ జనతా పార్టీ



**-భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ మోర్చ, తెలంగాణ స్టేట్...**

**వికారాబాద్ జిల్లా. పరిగి. సెప్టెంబర్ 15.( మన వార్త ప్రతినిధి):**
పరిగిలోని టీచర్స్ కాలని అమృత ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన వినాయకుడిని, బిసి కాలనీ వీరాంజనేయ వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని, శివాజీ సేన యువజన సంఘం ఆధ్వర్యంలో పరిగి పట్టణం మార్కెట్ యార్డ్ రోడ్లో ప్రతిష్టించిన సిద్ధి వినాయకుడి, అయ్యప్ప కాలని లోని మణికంఠ సేవా సమితి వారి వినాయకుడిని, బీసీ కాలని లోని వినాయకుడిని, మందుల కాలనీ లోనీ వినాయకుడిని, కులకచెర్ల మండలం లోని ముజాహిద్పూర్ గ్రామం లోని వినాయకుడి పూజా కార్యక్రమంలో పాల్గొని అన్ని వినాయకులను దర్శించుకొని ఆ భగవంతుని ఆశీర్వాదములు తీసుకున్న మన ముఖ్య అతిథి మన %దీజూ ాదీజ ఎశీతీఎ్ట్రు% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వెన్న ఈశ్వరప్ప ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్, జిల్లావేముల పెంటయ్య గుప్త బీజేపీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కుందేళ్ల శ్రీశైలం , బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ %ు% విజయ్ కుమార్, బీజేపీ పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణరెడ్డి, ప్రధాన కార్యదర్శి వార్ల ఆంజనేయులు మరియు కోళ్ల నరసింహులు, వికారాబాద్ జిల్లా మహిళా మోర్చ ప్రధానకార్యదర్శి సౌమ్యరెడ్డి, గాదె మహిపాల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, కులకచేర్ల మండల అధ్యక్షులు జెమిని సురేష్ బీజేపీ %ాదీజ% పరిగి పట్టణ అధ్యక్షులు టీవీ.నర్సిములు , కులకచెర్ల, దోమ మండల ఓబీసీ అధ్యక్షులు చలివెంద్రం మహేష్, గోవర్ధన్, బీజేపీ సీనయర్ నాయకులు మోనాచారి, బిచన్న, భీమయ్య, బీజేపీ నాయకులు ఎరుకలి శ్రీనివాస్ , బోయిని చెన్నయ్య, విజయ్ గౌడ్ ఆనంద్ కంకంటి ఆయా మండపాల యువకులు కాలనీ యువకులు అనిల్, సునీల్, మల్లేష్, రంగం సతీష్, హన్మంతు, అరుణ్ కుమార్, వంశీ, శివకుమార్, శివకృష్ణ, ప్రశాంత్, నరేష్, ప్రవీణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన వేళ ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**హన్మకొండ సెప్టెంబర్ 15(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**వరంగల్, హన్మకొండ మరియు కాజీపేట ట్రై సిటి పరిధిలో వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలో శోభాయాత్ర నిర్వహించబడుతుంది. ట్రాఫిక్ ఆంక్షల్లో భాగంగా రేపటి రోజు అనగా 16-09-2024 మధ్యాహ్నం 12.00 నుండి మరుసటిహొరోజుహొతేదిహొ17-09-2024హొఉదయంహొ10.00హొగంటలహొవరకుహొట్రాఫిక్‌హొహొఆంక్షలుకోనసాగుతాయి. భారీ వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు. ములుగు,భూపాలపల్లి వైపు నుండి వచ్చు భారీ వాహనములు హైదరాబాద్ కు వెళ్ళవలసినవి ఆరెపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుండి వెళ్ళవలెను. మరియు భూపాలపల్లి పరకాల నుండి ఖమ్మం వెళ్ళవలసినవి ఆరేపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుండి కరుణాపురం, మడికొండ, కడిపికొండ, నాయుడు పెట్రోల్ పంపు నుండి వెళ్ళవలెను. 2.భూపాలపల్లి మరియు పరకాల నుండి వచ్చు భారీ వాహనాలు నర్సంపేట వైపు వెళ్ళవలసినవి కొత్తపేట, రెడ్డిపాలెం, జాన్పీరిలు గొర్రెకుంట నుండి వెళ్ళవలెను. 3.సిటి లోపలికి వచ్చు భారీ వాహనములు సిటి అవతల ఆపుకోవలెను. నిమజ్జన సమయంలో ఎలాంటి వాహనములు సిటి లోపలికి అనుమతించబడవు. వరంగల్ నగరంలో తిరుగు అన్ని రకాల వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు: 4.ములుగు మరియు పరకాల వైపు నుండి వచ్చే బస్సులు వయా పెద్దమ్మగడ్డ నుండి కెయుసి, సి.పి.ఓ. అంబేద్కర్ సెంటర్, ఏషియన్ శ్రీదేవి మాల్ మీదుగా బస్టాండ్కు చేరుకోవాల్సిఉంటుంది. 5.హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి ములుగు వైపు, కరీంనగర్ వైపు వెళ్ళు బస్సులు వయా ఏషియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్ సెంటర్, సి.పి.ఓ ద్వారా కెయుసి, జంక్షన్ మీదుగా వెళ్ళవలెను. 6.హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి నర్సంపేట, కొత్తగూడెం, భద్రాచలం, తొర్రూరు, ఖమ్మం వైపు వెళ్ళు బస్సులు వయా బాలసముద్రం, అదాలత్, హంటర్ రోడ్ మీదుగా వెళ్ళవలెను. చిన్న వడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేయు విగ్రహాలు కాశిబుగ్గ, పోచమ్మ మైదాన్, దేశాయిపేట మీదుగా వెళ్లి నిమజ్జనం అనంతరం వయా ఎనుమాముల మార్కెట్ నుండి కాశిబుగ్గ మీదుగా తిరిగి వెళ్ళవెళ్లాలని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

## కరీంపేట గ్రామ గౌడ సంఘం అధ్యక్షునిగా గుర్రం శ్రీనివాస్ గౌడ్



**శంకరపట్నం,సెప్టెంబర్ 15(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కరీంపేట గ్రామ గౌడ సంఘం అధ్యక్షునిగా గుర్రం శ్రీనివాస్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద గౌడ సంఘ సభ్యులు సమావేశమై నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో తనను గౌడ సంఘ అధ్యక్షునిగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలుపారు. సంఘం అభివృద్ధికి పాటుపడతాడని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు గుర్రం తిరుపతి,గుర్రం ప్రభాకర్, మూల ఆంజనేయులు,గుర్రం శ్రీనివాస్,పంతంగి కొమురయ్య,గుర్రం వీరస్వామి గుర్రం వీరమల్లు,గుర్రం రవి, గుర్రం సాగర్,గుర్రం విష్ణు,గుర్రం చందు,గుర్రం పవన్,గుర్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి కి శ్రద్ధాంజలి ఘటించిన సిపిఎం



**జహీరాబాద్, సెప్టెంబర్ 15 ( మన వార్త ప్రతినిది టి అశోక్ కుమార్):**
విప్లవ నేత కామ్రేడ్ సీతారాం ఏచూరి కి సిపిఎం పార్టీ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏచూరి సంతాప సభలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి రాంచందర్ పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలు అర్పించి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యుడిగా ఏచూరి దేశానికి ఎనలేని సేవలు చేశారని అన్నారు. విశిష్ట విప్లవానికి దిక్సూచిగా, వర్గ పోరాటానికి సైద్ధాంతిక భావజాల వ్యాప్తికి కృషి చేశారని, సమాసజ స్థాపనకు క్రుషి చేశారని కొనియాడారు. దేశ రాజకీయాలలో సిపిఎం విదానంపై స్పష్టమైన వైకరి కలిగినా నేత ఏచూరి అన్నారు. కార్మికులు, కర్షకులు, పిడిత, ప్రజల పక్షాన అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. గొప్ప దేశభక్తి నాయకుడిని దేశం కోల్పోయిందని, గతంలో తన తల్లి దేహం, ఇప్పుడు తన దేహం వైద్య విద్యార్థుల పరిశీలనకు దానం చేసిన గొప్ప కుటుంబం అన్నారు. ఏచూరి ఆశయ సాధనకు పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు నర్సయ్య, సలీమొద్దీన్, నర్సిములు, నరేష్, తుల్జారాం, రాజు, ముజాయత్, ఫహీమ్, బాబు, రాజేష్, హరీష్, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ ఉత్సవ కమిటీ నవరాత్రి ఉత్సవాలు



**(మేడిపల్లి, సెప్టెంబర్ 15 మన వార్త)** ఆధ్యాత్మిక కార్యక్రమాలు కాలనీవాసుల్లో ఐక్యతకు దోహదపడతాయని కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ అన్నారు.హా బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ ఒకటవ డివిజన్ పరిధిలోని క్రాంతి కాలనీ రోడ్డు నెంబర్ ఒకటి శ్రీ శ్రీ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపానికి ముఖ్య అతిదిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు అతిథులను శాలువాతో సత్కరించారు.అనంతరం నరిగె రమేష్ ( ఎన్ ఆర్ డెవలపర్స్ ) సహకారంతోహాపిహాఆర్హాడాన్స్హాఅకాడమీ చిన్నారులు వారి నృత్యాలతో క్రాంతి కాలనీ ప్రజలను అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన చిన్నారులకు బింగి జంగయ్య యాదవ్ బహుమతులు ప్రదానం చేశారు.హాపిహాఆర్హాడాన్స్హాఅకాడమీ నిర్వాహకుడు రమేష్ మాట్లాడుతూ కాలనీ లో మాకు ఈ అవకాశమిచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని ప్రజా ప్రతినిధుల ప్రోత్సాహంతో మాహాపిహాఆర్హాడాన్స్హాఅకాడమీ మరింత ముందుకెల్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులుహా, కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బస్సు, ద్విచక్రవాహనం ప్రమాదంలో యువకులకు తీవ్రగాయాలు



**జహీరాబాద్, సెప్టెంబర్ 15 ( మన వార్త ప్రతినిది టి అశోక్ కుమార్):** ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసి బస్సు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. జహీరాబాద్ నియోజకవర్గం కోత్తూర్ బి మిర్జాపూర్ మధ్య రోడ్డులో ఆదివారం సాయంత్రం జహీరాబాద్ వైపు నుండి బీదర్ వైపు వెళుతున్న ఆర్టీసి బస్సు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. ద్విచక్ర వాహనంపై ఉన్న ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు కాగా, వారిని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు కర్ణాట ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

## వినాయక మండపాలను సందర్శించిన సెట్విన్ చైర్మన్



**జహీరాబాద్, సెప్టెంబర్ 15 ( మన వార్త ప్రతినిది టి అశోక్ కుమార్):** సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి తో కలిసి జహీరాబాద్ పట్టణంలో నెలకొల్పిన పలు వినాయక మండపాలను సందర్శించి, వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. గడి, హమాలి కాలని, నాగులకట్ట, హౌసింగ్ బోర్డు, శాంతినగర్, శివాలయం ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన వినాయకులను గిరిధర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వహకులు నాయకులను ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, యువజన, యన్ఎస్యుఐ నాయకులు తదితరులు కార్యక్రమాల్లో ఉన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన అన్నదాన కార్యక్రమం



**గంభీరావుపేట సెప్టెంబర్15మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండల కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున సామూహిక కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. గ్రామ పురోహితుడు రాచర్ల పార్థసారథి శర్మ వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని వినాయకుని వినాయకుడికి మంగళహారతులు సమర్పించారు. ప్రత్యేక పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముత్యాల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు చల్ల చెన్నారెడ్డి, విజేందర్ రెడ్డి, నేవు రి రాజు, కమలాకర్ రెడ్డి, రామిరెడ్డి, ముత్యాల సుధాకర్ రెడ్డి, పోచిరెడ్డి, కామెడీ సంజీవరెడ్డి, కోటయ్య గారి సంతోష్ రెడ్డి, చందుపట్ల రాజిరెడ్డి, మస్కట్ లింగారెడ్డి, తో పాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన..



**జమ్మికుంట, సెప్టెంబర్ 15( మన వార్త ప్రతినిధి):**
గణపతి నవరాత్రుల అనంతరం నిమర్జనం కోసం జమ్మికుంట పట్టణంలోని నాయిన్ చెరువు వద్ద చేస్తున్న నిమజ్జన ఏర్పాట్లను మునిసిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు తో పాటు పట్టణ సీ ఐ వరగంటి రవి,సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ లు పరిశీలించారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.వీరితోపాటు కౌన్సిలర్ పొనగంటి రాము,మొలుగు దిలీప్ తదితరులు ఉన్నారు.

## జాలిగామలో మట్టి గణపతికి ఘనమైన పూజలు



**-మట్టి గణపతి శ్రేష్టం ు కుమ్మరి సంతోష్**
**గజ్వేల్ సెప్టెంబర్ 15(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ కుమ్మరి వాడలో మట్టి గణపతిని ఏర్పాటు చేసి నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు అందులో భాగంగా ఆదివారం గణపతి పూజలో పాల్గొన్న యువజన నాయకుడు కుమ్మరి సంతోష్ దంపతులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని, ప్లాస్టిక్ వాడటం తగ్గించాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని మట్టి గణపతి విగ్రహాలు పూజిస్తే శ్రేష్టమని , గత కొన్ని సంవత్సరాలుగా కుమ్మరివాడలో మట్టి గణపతిని నెలకొల్పి గణపతి నవరాత్రి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి ర్యాంకరు వేణు యాదవ్‌ను సన్మానించిన బీసీ సంగం నాయకులు



**మహబూబ్ నగర్. జిల్లా. మహమ్మదాబాద్ . సెప్టెంబర్ 15. (మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర స్థాయిలో అగ్రిసెట్టు ప్రవేశ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానములో ఉ త్తీర్ణుడైన మండల పరిధిలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన పెంటయ్య, యాదవ్ సరోజ దంపతుల ద్వితీయ కుమారుడు %ణ%. వేణును జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మారుమూల ప్రాంతం నుంచి రాష్ట్రస్థాయి ప్రవేశ పరీక్షలు ప్రథమ స్థానంలో ఉత్తీర్ణుడు కావడం పట్ల ఇక్కడి ప్రజలు విద్యార్థులు మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం నాడు దేశ పల్లి గ్రామము నంచర్లా గేటు లో జరిగిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర కార్యదర్శి పూర్ర వెంకటయ్య యాదవ్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి చదువులో చురుకుగా ఉండే వేణు రాష్ట్రస్థాయిలో ప్రథమ శ్రేణిలో పుత్రుడు కావడం మన ఉమ్మడి పాలమూరు జిల్లాకే గర్వకారణం అని అన్నారు. రాష్ట్రంలోని 92 మార్కులతో మొదటి స్థానంలో ఉత్తీర్ణులు కావడం సంతోషినవలసిన విషయమని అన్నారు. ఇలాంటి విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భవిష్యత్తులో మంచి ఉద్యోగం సాధించి మన ప్రాంతాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అఖిలభారత యాదవ మహాసభ ఉపాధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ, మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మధు మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి మీడియా పాయింట్ నూతన కమిటీ ఎన్నిక..



**హసన్ పర్తి సెప్టెంబర్ 15(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):**హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం మీడియా మీడియా పాయింట్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మీడియా పాయింట్ అధ్యక్షునిగా జక్కుల విజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా గౌరవ అధ్యక్షుడు గా ఎస్.డి అమ్మద్, ప్రధాన కార్యదర్శిగా సింగారపు బాబు, కోశాధికారిగా దాడి చిరంజీవి యాదవ్ ను,ఉపాధ్యక్షులుగా పోగుల రాజకుమార్, సలహాదారులుగా దండుగుడం రాజకుమార్, వేల్పుల ఓదెలు, కార్యదర్శిగా రామంచ మధుకర్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మీడియా పాయింట్ అధ్యక్షుడు జక్కుల విజయకుమార్ మాట్లాడుతూ మండలంలోని జర్నలిస్టుల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సందేల కిషోర్, దండుగుడుం రాజ్ కుమార్, వేల్పుల ఓదెలు,డి. చిరంజీవి, సింగారపు బాబు, ఆర్. మధుకర్, సందెల రాజు, బి రాజు, జె అభిషేక్, కే శ్రీకాంత్, వై కుమారస్వామి, ఆర్ దుర్గాప్రసాద్,చిర్ర సుమన్,రాజారపు బిక్షపతి, జి శ్రీనివాస్ దేవ్, పోగుల రాజకుమార్, జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

## మలమాహనాడు ఆఫ్ ఇండియా ముఖ్య నాయకుల సమావేశం

**గంభీరావుపేట , సెప్టెంబర్ 15 (మన వార్త ప్రతినిధి)**
పసుల రాంమ్మూర్తి ఆదేశాలతో ఈరోజు మాల మహానాడు ఆఫ్ ఇండియా మండల శాఖ అధ్యక్షులు లక్కంబాబు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది ముఖ్య అతిథిగా హాజరై న మాల మహానాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామ గ్రామాన మండల కేంద్రంలో మండల కమిటీలు గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా పాదయాత్ర మాల మహానాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం చేపట్టే కార్యక్రమం లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునివ్వడం జరిగింది ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధంగా ఉందని సుప్రీంకోర్టు తీర్పు వెనక్కు తీసుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటాన్ని అందరూ ఉద్ధృతం చేయాలని దోసల చంద్రం అన్నారు రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని స్థానిక ఎలక్షన్లో ఎక్కడ తిరిగిన అడ్డుకుంటామని మందకృష్ణ మాదిగ మాలలపై అనుచిత వాక్యాలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని అన్నదమ్ములుగా కలిసి ఉన్నటువంటి వారిని విడగొడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని మందకృష్ణ బ్లాక్మెయిల్ రాజకీయాలు మానుకోవాలని మాలలపై విషం చిమ్ముతున్న మందకృష్ణ మాదిగకు పుట్టగతులు ఉండవని మాలా మాదిగలు కలిసి ఉంటేనే రాజ్యాధికారాన్ని పొందగలమని మందకృష్ణ గుర్తుంచుకోవాలని బిజెపిని మాలలందరూ భూస్థాపితం చేస్తామని మాల మహానాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు.

## దళిత బంధు లబ్ది దారులు వినూత్న నిరశన..



**జమ్మికుంట, సెప్టెంబర్ 15( మన వార్త ప్రతినిధి):**
దళితబంధు రెండవ విడత నిధులు మంజూరు చేయాలనీ జమ్మికుంట లో వినూత్న నిరసన చేపట్టారు. రెండవ విడత నిధులు మంజూరు చేయాలనీ దళితబంధు సాధన సమితి హుజూరాబాద్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో అర్ధనగ్నంగా బైఠాయించి నిరసన తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బి అర్ ఎస్ ప్రభుత్వం దళితులు ఆర్థికంగా ఎదగాలని హుజూరాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు కింద దళితబంధు పథకాన్ని 18021 మందికి 10లక్షల చొప్పున లబ్దిదరుల ఖాతాలో జామచేసింది, అయితే వాహనాలు పెట్టుకున్న వారికీ మాత్రమే పూర్తి స్థాయిలో 10లక్షలు విడుదల చేసింది. రిటైల్ షాపులు పెట్టుకున్న వాళ్లకు మాత్రం మొదటి విడతగా 5 లక్షలు మంజూరు చేసింది. రెండవ విడత మంజూరు చేయడంలో అధికారులు కాలయాపన చేసి శాసనసభ ఎన్నికల వరకు గ్రౌండ్డింగ్ చేయకుండా నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మా ఖాతాలో డబ్బులు మంజూరు చేయాలనీ ఈ నూతన ప్రభుత్వానికి కూడా గత 9 నెలల నుండి వినతిపత్రం ఇవ్వడంతో పాటు అనేక నిరసన కార్యక్రమలు చేసిన పట్టించుకోవడం లేదన్నారు.బాధితులు ఇప్పటికే దళిత బందు విడుదల చేయాలనీ అనేక కార్యక్రమలు చేసిన ప్రభుత్వం స్పందించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితుల పట్ల వివక్షత చూపుతున్నాడని దళితులు ఆర్థికంగా ఎదగడం ముఖ్యమంత్రి కి ఇష్టం లేనట్టు వ్యవహరిస్తున్నాడని ఈ వైఖరి మారుకోకపోతే దళితుల ఉగ్రరూపం చూడాల్సి వస్తుందని సాధన సమితి సభ్యులు అన్నారు. కాబట్టి హుజురాబాద్ నియోజకవర్గంలో అన్ని మండలాలను ఏకం చేసి రానున్న రోజుల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వని దళితుల సత్తా ఏంటో చూపిస్తారని ఈ స్థానిక సంస్థల ఎన్నికల లోపు దళితబంధు మంజూరు చేయాలనీ ప్రభుత్వన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి సభ్యులు కోలుగూరి సురేష్, కోలుగూరి నరేష్, అకినపల్లి ఆకాష్, ఇనుగాల బిక్షపతి, కోడెపాక రక్షిత్, గాజుల కూమర్, మహంకాళి రమేష్, రామంచ శ్రీకాంత్, పాత రాజేష్, ప్రవీణ్ సరిత, అరుణా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు రక్షించడానికి హైడ్రాను స్వాగతిస్తున్నాం



**-తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం**
**హసన్ పర్తి సెప్టెంబర్ 15(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):**
65 డివిజన్ ఎల్లాపూర్ అంబేద్కర్ సెంటర్ నుందు తెలంగాణఅంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రేనుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ మాట్లాడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ భూములు ధరణి పేరుతో కోట్ల రూపాయల విలువగల భూములను స్వాధీనపరుచుకున్నారు,కబ్జాల పేరుతో పేదవాడు పేదవాడి గానే ఉన్నాడు కానీ గత ప్రభుత్వాధికారుల నిర్లక్ష్యం కారణంగా విలువైన భూములు అక్రమాలకు అన్య ప్రాంతానికి గురైంది. ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో ఒక మంచి కార్యక్రమాన్ని రాష్ట్రానికి అందిస్తున్నారు దాన్ని మా సంఘం తరఫున స్వాగతిస్తున్నాం ఎందుకంటే పేదవాడికి గత ప్రభుత్వంలో మూడెకరాల భూమి ఇస్తా నాని అన్నారు కానీ ఇవ్వలేదు అదే సమయంలో పేదవాడికి డబల్ బెడ్ రూమ్ అన్నారు అది కూడా ఇవ్వలేదు ముఖ్యంగా మా డిమాండ్ హనుమకొండజిల్లా తో పాటు ప్రతి మండలలకు గ్రామాలకు కూడా విస్తరించాలి అదే సమయంలో హైడ్రాతో వచ్చే అధికారులు 1954 నుండి కబ్జా వివరాలకు సంబంధించిన మ్యాప్ తో రావాలి భూకబ్జా జరిగిన ఏ ఏ ప్రాంతంలో నైతే విషయాన్ని క్షుణ్ణంగా చెప్పే నాయకులను ఆ ప్రాంతంలో ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకొనే కొరకు కచ్చితంగా ఆ ప్రాంతం వ్యక్తులు మాట్లాడవలసి ఉంటుంది కనుక మన గ్రామాలకు ఈ భూములను కాపాడుకోగలిగివాటికి హద్దురాళ్ళు పెట్టి ప్రభుత్వ భూమిగా ఒక బోర్డులను ఏర్పాటు చేయాలని ఈ కబ్జాలకు పాల్పడినటువంటి వ్యక్తులపై కేసు నమోదు చేయాలి అదే సమయంలో ఇ%శీ%దుకు సంబంధించిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకొని అవసరమైతే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెలిశోజు రమణాచారి సహకార్యదర్శి వెలి సోజు బుచ్చి రాములు కోశాధికారి ఎర్ర నాగరాజు. నాయకులు నేదునూరి సునీల్ నేదునూరిశ్రీనివాస్ సభ్యులు కొత్త గట్టు శ్యాంసుందర్ గోపరాజు కుమారస్వామి రేనుకుంట్ల చిరంజీవి మహ్మద్ పాషా బుజ్జిగా అజయ్ కుమార్ గాజుల రాజు వేములపల్లి సురేష్ పాల్గొన్నారు.

## Djబాయ్స్ అధ్వర్యంలో గణనాథుని కి 108 ప్రసాదాలు..



**రుద్రంగి(రాజన్న సిరిసిల్ల జిల్లా) వార్త ప్రతినిధి స్వామి**
మండల కేంద్రంలోని %ఎయి% బాయ్స్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకునికి మహిళలు 108 నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మహిళలు 108 రకాల నైవేద్యాలు సమర్పించడం జరిగిందని, ఆ వినాయకుని ఆశీస్సులు అందరిపై ఉండి అందరు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నామన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్షితులై ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 15 (మనవార్త ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కామ్రేడ్.కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై భారత కమ్యూనిస్టు పార్టీలో చేరేందుకు సుజాతనగర్ మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు సంఘం నాయకులు తాళ్లూరి ధర్మారావు , తాళ్లూరి పాపారావు, ఆధ్వర్యంలో పాత అంజనాపురం గ్రామపంచాయతీ చిమ్న తండ గ్రామం లోని ప్రజలు భారత కమ్యూనిస్టు పార్టీలో 30 కుటుంబాలు చేరారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పార్టీ కండువా కప్పి వారిని పార్టీలో ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎస్.కె సాబీర్ భాషా సుజాతనగర్ మండల అధ్యక్షులు భూక్య దస్రు గారు మరియు మండల కార్యవర్గ సభ్యులు ఎంపీటీసీ సభ్యులు జెడ్పిటిసి సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గణపతి సేవలో పాల్గొన్న బసేటి కార్తీక్ దంపతులు



**ఉప్పల్, సెప్టెంబర్ 15, మన వార్త**
గత సంవత్సరం టి ఎన్ ఆర్ సులోచన అపార్ట్మెంట్లో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జరిగిన లడ్డు వేలంలో న్యాయవాది బసేటి కార్తీక్ లడ్డును 10 లక్షల 30 వేల రూపాయలకు దక్కించుకొని డబ్బులు చెల్లించడం జరిగింది. ఈ సంవత్సరం గణపతి ఉత్సవాలలో భాగంగా టి ఎన్ ఆర్ సులోచన అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు బసేటి కార్తీక్ దంపతులను ఘనంగా సత్కరించడం జరిగింది.

## పుల్ల వంశస్థుల ఆత్మీయ సమ్మేళనం




**కమలాపూర్ సెప్టెంబర్ 15 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్ )**
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ఉమామహేశ్వర ఫంక్షన్ హాల్ నందు పుల్ల వంశస్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షతన వహించిన డా,, పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మన వంశస్థులు రాజకీయంలో, చదువులో, క్రమశిక్షణలో ముందు వరుసలో ఉండాలని ఆయన అన్నారు. ఆయన మాట్లాడుతూ కష్టసుఖాలలో అందరం పాలుపంచుకోవాలని అందరూ ఒక్కతాటిగా ఉండాలని అన్నారు. అందరూ కలిసి ఆలోచనలో ఆచరణలోను ఐకమత్యం కలిగి మెలగాలని ఆయన సూచించారు. అదేవిధంగా డి.ఎస్.పి పుల్ల సంజీవ్ కుమార్ మాట్లాడుతూ పుల్ల వంశస్థులు ఎక్కడెక్కడ ఉన్నవారు అందరూ చైతన్యవంతులు కావాలని ఆయన అన్నారు. రానున్న రోజులలో మన వంశస్థులందరూ అంచలంచలుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి పుల్ల శోభన్ కుమార్, ఎక్స్ ఎమ్మెల్సీ పుల్ల పద్మ భాస్కర్, ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్, ఎస్సై పుల్ల అభిలాష్ మరియు పుల్ల వంశస్తులందరూ పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణస్వీకారం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 15( మన వార్తా ప్రతినిధి )**
హైదరాబాద్ గాంధీభవన్లో ఆదివారం సాయంత్రం అట్టహాసంగా జరిగిన నూతన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అభినందించారు. బీసీ బిడ్డకు పీసీసీ అధ్యక్ష పదవి కట్టబెట్టినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పదవీ ప్రమాణ స్వీకారం తోపాటు బాధ్యతలు స్వీకరించిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు రాజేందర్ రావు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీ సీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తామని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రతి ఇంటింటా అవగాహన కల్పిస్తామని రాజేందర్ రావ్ పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.


## ఇతర మతాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకుందాం

**–వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**హన్మకొండ సెప్టెంబర్ 15(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):**ఇతర మతాలను గౌరవిస్తు సంతోషాల నడుమ పండుగలను నిర్వహించుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో ఆదివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ట్రై సిటికి చెందిన ముస్లిం మత పెద్దలు, శాంతి కమిటీతో సమావేశమయ్యారు. ఈ నెల 16వ తేదిన మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు నిర్వహించాల్సి ఉండగా అదే రోజు గణేశ్ నిమజ్జనం ఉన్నందున ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో ముస్లిం మత పెద్దలతో సమావేశాన్ని ఎర్పాటు చేయడం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనర్ సూచనల మేరకు 19వ తేదిన మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలను నిర్వహించేందుకు ముస్లీం మత పెద్దలందరూ అంగీకరించడం జరిగింది. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి మతం వారు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ వారి వారి పండుగలకు సంబంధించిన ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడం వరంగల్ నగరవాసుల ప్రత్యేకతని, మతసామరస్య విషయంలో వరంగల్ నగరంలో ఇతర ప్రాంతాలవారికి అదర్శంగా నిలుస్తోందని. ఇదే సంప్రదాయాన్ని భావితరాలవారికి అందజేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. కాజీపేట దర్గా పీఠాధిపతి ఖుస్రూ పాషా మాట్లాడుతూ వినాయక చవితి పండుగ వేళ మతసామరస్యంలో భాగంగా ఎంతోమంది ముస్లీం యువకులు గణేష్ విగ్రహాలను తయారి చేసి ఉచితం పంపిణీ చేయడం జరిగిందని. గణేష్ నిమజ్జన సందర్బంగా నిమజ్జనం కొసం తరలివేళ్ళే భక్తులకు మార్గమధ్యలో మంచినీరు, మజ్జిగను అందించడం జరుగుతుందని ఖుస్రూ పాషా తెలిపారు. ఈ సమావేశంలో వెస్ట్జోన్ డిసిపి రవీందర్, ఏసిపిలు జితెందర్రెడ్డి, నందిరాంనాయక్,దేవేందర్రెడ్డి,కిషోర్,తిరుపతితో పాటు ఇన్స్పెక్టర్లు పాల్గోన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్నా సభ్యత్వ నమోదు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 15( మన వార్త ప్రతినిధి):**
ముమ్మరంగా కొనసాగుతున్నా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం.
జమ్మికుంట పట్టణం లోని (దుర్గా కాలని) 166 వ బూత్ లో బీజేపీ సభ్యత్వ నమోదును కార్యక్రమం అధ్యక్షుడు ఉదుగుల మహేందర్ తో జిల్లా అధ్యక్షులు వార్డులోని ప్రజలతో సభ్యత్వం చేపించారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. దేశంలోని నరేంద్ర మోడీ పరిపాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు. దేశ ప్రజల రక్షణ,అభివృద్దే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పని చేస్తుందని కృష్ణా రెడ్డి కొనియాడారు. రాష్ట్రం లో అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పేరిట 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించారని ఆరోపించారు. తెలంగాణ లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు మర్చిపోయారని,కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలకు విశ్వాసం పోయిందని అన్నారు. తెలంగాణలో బీజేపీ పట్ల ప్రజల్లో మంచి ఆదరణ వుందని,దానికి నిదర్శనమే మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కి వచ్చిన 8 పార్లమెంటు స్థానాలు,77 లక్షల పైచిలుకు ఓట్లు అని తెలిపారు. ప్రతీ బీజేపీ కార్యకర్త సభ్యత్వ నమోదులో పాల్గొని పెద్ద ఎత్తున సభ్యత్వం చెపించాలని కృష్ణ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి,హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బింగి కర్నాకర్, చెన్నమాధవుని నరసింహ రాజు, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెల్ల సుధాకర్, పల్లపు రవి, మోతే స్వామి, ఇటికాల స్వరూప,మోడం రాజు, బల్సుకురి రాజేష్,నరెడ్ల చైతన్య రెడ్డి, ఉడుగుల రవికుమార్, వేముల జగన్, బచ్చు శివకుమార్, మందాడి సమిరెడ్డి, యాంసాని సమ్మయ్య,గుడిపాటి కొండాల్ రెడ్డి, కనుమల్ల లక్ష్మి, కొండ్ల సులోచన, విమలక్క, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్ ..

**–రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**
**–ఘనంగా కరీంనగర్ జిల్లా మహాసభ**




**కరీంనగర్, సెప్టెంబర్ 15( మన వార్త ప్రతినిధి):**
సమాజంలో భాద్యత గల పౌరులుగా జర్నలిస్టులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. అదే సమయంలో జర్నలిస్టులపై జరిగే దాడులను ఐక్యంగా ఎదుర్కొంటూ హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ పట్టణంలోని ఎల్ ఐసీ ఏజెంట్స్ భవన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా నాల్గవ మహాసభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ప్రత్యామ్నాయ యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూనే, జనం సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యంలో ప్రధాన భూమిక పోషిస్తున్న జర్నలిస్టులు తమ హక్కుల కోసం సంఘటితంగా ఉండాలని అన్నారు. నిరంతర అధ్యయనం, ప్రజా సమస్యలపై కథనాలు అందిస్తూ సమాజంలో తమకంటూ స్థానం పొందాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పదేళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయని, గత ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేశాయని అన్నారు. ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ నివేదిక సమర్పించారు. మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం, పెన్షన్ స్కీం వంటి డిమాండ్ల సాధనకు ఐఎఫ్ డబ్ల్యూజే దేశవ్యాప్తంగా పోరాటం చేస్తుందన్నారు. ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, టీడబ్ల్యూజేఎఫ్ సంఘం ఏ ప్రభుత్వానికి,ఏ పార్టీకి అనుకూలం,అనుబంధం కాదని, కేవలం జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా పనిచేస్తుందని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిగ రఘు,కార్యదర్శులు రాజశేఖర్, బిక్షపతి, జాతీయ కౌన్సిల్ సభ్యులు కుడుతాడి బాపురావు,యూసుఫ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయ్, మహేష్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, మాజీ మేయర్ రవీందర్ సింగ్, ప్రముఖ వైద్యులు బీ ఎన్ రావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి 51 రకాల ప్రసాదాలతో మహా నైవేద్యం



**శంకరపట్నం,సెప్టెంబర్ 15 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం మెయిన్ రోడ్డు పాత బస్టాండ్ వద్ద దేవసేన గ్రూప్ ఆధ్వర్యంలో గణనాథునికి 51 రకాల ప్రసాదాలు నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు గణపతికి ప్రత్యేక పూజలు చేశారు.

## పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాగణపతి మహా పూజ కార్యక్రమం



**వేములవాడ సెప్టెంబర్ 15 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాపించిన వినాయకుని మండపం వద్ద ఆదివారం రోజున వినాయకుడి మహాగణపతి మహా పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు అభ్యుదయ సంఘాలు పట్టణ ఆర్యవైశ్య మహిళలు పుర ప్రముఖులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.